

# ఏం ఆడవాళ్ళు?

కొండముది శ్రీరామచంద్రమూర్తి

**“ఏవండీ – ఈ నెమలికంఠం రంగు ధర్మవరం సిల్కు చీరకు ఈ బ్లూ కలర్, గోల్డ్ బోర్డర్ బ్లౌజు నప్పిందంటారా ?”**

కిటికీలో నుండి దొడ్లో నూతి పళ్ళెం దగ్గర సబ్బుపెట్టి మొహం కడుక్కొంటువ్న సుమతి వేపు కన్నార్పకుండా చూస్తున్న కృష్ణారావు ఉలిక్కిపడి భార్యవేపు తిరిగి, “ఆఁ! ఆఁ! బావుంది, బ్రహ్మాండంగా వుంది, యెందుకు బావుండదూ ? చాలా బావుంటుంది” అన్నాడు కంగారుగా.

రుక్మిణి భర్త మాటలు విని నవ్వింది. ఆ నవ్వులో ఆమె తెల్లని పలువరుస తళుక్కుమంది. చేతిని సుతారంగా ఎత్తి, బొట్టును చూపుడు వేలుతో సున్నితంగా దిద్దుకొంటూ, క్రీగంట అతన్ని మురిపెంగా చూసి,

“నాకు తెలుసు, మీరా మాట అంటారని !” అన్నది సంతృప్తి నిండిన కంఠంతో.

వెడల్పాటి నుదుటిమీద ఎర్రగా మెరుస్తున్న బొట్టు, తెల్లని చేతులకు వత్తుగావున్న ఎర్రని గాజులు, ఆరోగ్యంతో నిగనిగలాడుతున్న ఎర్రని పెదాలు, మెడలో తళుకులీనుతున్న రెండుపేటల బంగారం గొలుసు, ఆ గొలుసు పక్కనే నల్లపూసలు ... రుక్మిణిని చూసిన కృష్ణారావు పెదిమల మీదకు బలవంతంగా నవ్వును ఎరువు తెచ్చుకున్నాడు. మొహానికి పూసుకున్న పౌడరులాంటి నవ్వు. “కాదా మరి? ... యూ ఆర్ ఎ రియల్ బ్యూటీ...”

రుక్మిణి పక్కున నవ్వింది. “అవునా ?” అన్నది కొంటెగా. దగ్గరకొచ్చి కృష్ణారావు మొహంలో మొహంపెట్టి, “కట్టుకున్నదాని అందాన్ని మెచ్చుకునే మొగవాడున్నప్పుడే ఆ ఆడదానికి సంతృప్తి, ఆ సంసారానికో అర్థమూనూ” అంటూ అటూ ఇటూ చూసి ఒక్కసారి మునిగాళ్ళమీద నిలబడి అతని పెదిమలను సుతారంగా తన పెదిమలతో తాకి, గిరుక్కున సిగ్గుతో వెనక్కుతిరిగి వంటింట్లోకి పారిపోయింది.

కృష్ణారావు తన పెదిమలను కర్చీఫ్‌తో తుడుచుకున్నాడు. మళ్ళీ కిటికీలో నుండి దొడ్డి వేపు చూశాడు. సుమతి మొహం కడుక్కోవడం పూర్తయింది. తడి మొహం మీద వంకీల జుత్తు అక్కడక్కడా అతుక్కుని వుంది. సాయం సూర్యుడి కిరణాలు ఆమె మొహం మీద స్పాట్ లైట్ వేస్తున్నాయి. నల్లని సోగకళ్ళు, పాలబుగ్గల మిసిమితనం, యౌవనంలోకి అడుగుపెట్టి అనుభవాల కోసం ఎదురుచూస్తున్న శరీరం, పమిటను ఒక్కసారి కిందకు జార్చి విదిల్చి మళ్ళీ బుజంమీద వేసుకుంది. పమిట జారడం చూసిన కృష్ణారావు మనస్సు అంత ఎత్తు నుండి కిందకు పడ్డట్లయింది. కళ్ళు మూసుకుని తెరచి, “వాట్ ఎ బ్యూటీ ?” అనుకున్నాడు మనసులో. సుమతి, టవలును బుజాన వేసుకుని, చేతిలో సబ్బు పెట్టె పట్టుకుని, కాళ్ళ స్లిప్పర్లతో కిటికీ పక్కగా పోతోంది.

“సుమతీ! ” కృష్ణారావు మెల్లగా పిలిచాడు.

సుమతి చివాలున తలెత్తింది. ఆ ఎత్తడంలో సుళ్ళెతీగ తగిలింది విచ్చుకొని రాలడానికి సిద్ధంగా వున్న మల్లెపూలు ఆమె నెత్తిమీద వర్షంగా పడ్డాయి.

“రుక్కుతో గుడికెళ్ళొద్దు. ఇట్రా !”

సుమతి కళ్ళు మిలమిలలాడాయి. అట్లాగే అన్నట్లు తల ఎగరేసి పక్క వాటాలోకి వెళ్ళిపోయింది. కృష్ణారావు కాలరు సవరించుకున్నాడు. సుమతితో, రుక్మిణి మాట్లాడుతున్న మాటల వలిగాలి తరంగాల్లా అతన్ని తాకుతున్నాయి.

“సుమతీ! ఇంకా ఎంతసేపే, బయల్దేరవేం?” ఖంగుమంటున్న రుక్మిణిగొంతు.

“మీరు వెళ్ళి రండి అత్తయ్యగారూ ! ఉన్నట్టుండి, తలపగలగొట్టుకు పోతోంది.”

“అయ్యయ్యో ! అదేమిటే, ఇంతవరకూ బాగానే వున్నావుగా. ఇద్దరం కలసి ఆ గోపాల మూర్తికి అష్టోత్తరం చేయిద్దాం అనుకున్నాము కాదూ ?” రుక్మిణి గొంతులో కొంత ఆతృత, ఒకింత నిరాశ.

“అవునండీ ! మీతో కలసి వద్దామనే అనుకున్నాను, కానీ ఏం చేయను చెప్పండి ? తలంతా సమ్మెట పెట్టి కొట్టినట్లుగా వుంది. పోనీ అత్తయ్య గారూ, నాపేర కూడా మీరే ఆ పూజ చేయించి రాకూడదూ ?”

“అట్లాగే చేయిస్తాలేమ్మా ! నువ్వేం ఇది కాకు. మీ మావయ్యగారి దగ్గర మాత్రలున్నయ్ అడిగి తీసుకో. మొహమాటపడకు. ఏం ? నేన వెళ్లిరానా ? ఏమండోయ్ - మన సుమతికి వున్నట్టుండి తలనొప్పి వచ్చిందట విపరీతంగా. ఆ తలనొప్పి మాత్రలియ్యండి. ఆ పిల్లకసలే తగని భయం.” రుక్మిణి లోపలకు ఓ అడుగువేసి, భర్తకు హెచ్చరికలు పలికి, పూలసెజ్జ తీసుకుని బయటకు వెళ్లిపోయింది. వెళ్లిపోయిన సూచనగా బయట గేటు గడియ వేసిన చప్పుడు.

భార్యను వీధి చివరగా వెళ్ళనిచ్చాడు కృష్ణారావు. ఒకటి రెండు క్షణాలు ఆగాడు. అద్దంలో చూసుకుని క్రాపు సరిచేసుకున్నాడు. చొక్కామీద సెంటుచుక్కలు చల్లుకున్నాడు. కుర్చీమీద నుండి లేచి, ముందుకు రెండడుగులు వేసి, “సుమం...” అని పిలిచాడు ఆప్యాయతనంతా మూటగట్టి.

సుమతి రెండు వాటాల మధ్య వున్న తలుపు తీసి, ద్వారబంధంలో నిలబడింది. తెల్లని బొట్టు పెట్టుకుంది. తెల్లని గాజులు వేసుకుంది. మెళ్ళో తెల్లని ముత్యాలదండ. కాళ్ళకు తెల్లని వెండి పట్టాలు. తెల్లని స్లిప్పర్స్ తెల్లని పల్చటి రెవిక. రవిక నుండి స్పష్టాస్పష్టంగా కనిపిస్తున్న తెల్లటి బ్రా. బుటా వున్న తెల్లటి



సంకురేతిరి సంత కాడ...

—ఫోటో : శివ్నారాయణ

చీర. తెల్లచీర లోపలినుండి తెల్లటి మెత్తటి పాదాలపైకి ''టెంప్టింగ్''గా పడుతున్న తెల్లటి సిల్కు ఫాల్స్. ఆమె నందివర్ధనంలా వుంది, నిద్రలేచిన మెరవుతీగలా వుంది, పొంగిపొరలిన నురగ తరకలా వుంది.

కృష్ణారావు ఆమె వేపు ఆపలేని తమకంతో రెండు చేతులూ జాపి ముందుకు నడిచాడు. ఆమె వున్నచోటు నుండి ఒక అడుగు వెనక్కు వేసింది. ఆమె నుదుటిమీద స్వేదబిందువులు. పెదిమలు మెల్లగా వణుకుతున్నాయి.

''నాకు భయంగావుంది కృష్ణా!'' అన్నది అక్కడినుండే మెల్లిగా.

''ఎందుకూ భయం ?...''

''అత్తయ్య నుదుటిమీద ఆ ఎర్రబొట్టు...'' పవిత్రత ముందు పాపం తలొంచుకున్నట్టు ఆమె కంఠం గీరపోయింది.

''నాన్సెన్స్ ... ఆమె నీకు అత్తయ్యేమిటి ?... ఏమిటో పక్క పక్క వాటాల్లో వుంటున్నాంకదా అని వరుసలు కలుపుకున్నాం. అంతమాత్రాన...''

సుమతి పేలవంగా నవ్వింది. ''నిజమే! వరుసలు కలుపుకున్నాం. వరుసలే! కానీ ఆ వరుసల భావమే నన్ను వివశం చేస్తోంది. ఆమె నన్ను ఎంత ఆత్మీయంగా చూస్తోంది! నాకేదన్నా ఐతే ఎంతగా తను బాధపడి సేవలు చేస్తోంది! సుమతీ! ఒంటరిగా వుండి, అయిన వాళ్ళకు దూరంగా, ఇక్కడ ఆడపిల్లల కాలేజీలో చదువుకొంటున్నావ్—నీచదువుమీదే అన్ని ఆశలూ పెట్టుకున్నారు మీ అమ్మా — నాన్నా! నువ్వు ఎంచక్కా చదువుకోవాలి, మంచి ఉద్యోగం సంపాదించుకోవాలి, అయిన వాళ్ళను ఆదుకొని పైకి తీసుకురావాలి, ఆ తర్వాత పెళ్ళి చేసుకొని..., అంటూ హితవు పలికేది అత్తయ్య.

# ఏం ఆడవాళ్ళు?

ఆటువంటి అత్తయ్యకు ...'' సుమతి కంఠం గద్గదికమైంది.

సుమతిలో వచ్చిన మార్పు చూసిన కృష్ణారావు చికాకు పడ్డాడు.

''డోన్ట్ బీ సెంటిమెంటల్…లివ్ అండ్ లౌవ్…ఎంత కావాలి ? వో వందీయనా ?...పోనీ రెండు వందలు...ఆ రెండువందలూ పెట్టి జల్సా చేసుకో. పూలు, సినిమాలు, అత్తర్లు, షోకులు, సరదాలు. ఎంజాయ్ ఐసే ''

అతను ఆమెకు దగ్గరగా వచ్చి, ఆమె బుజాల మీదచేతులు వేశాడు. ఆమెనిలువెల్లా ఉలిక్కిపడ్డది. ఆమె మోహాన్ని తన వేపుకు తిప్పుకున్నాడు. ఆమె మొహమంతా చెమట పోస్తున్నది. ఆమె కళ్ళల్లోకి కళ్ళుపెట్టి చూశాడు. ఆ కళ్ళల్లో భయాలనీడలు.

ఇంతలో బయట రుక్మిణి వస్తున్న సూచన. ఎవరితోనో ''వెళ్ళి వస్తానండీ!'' అంటూ వీడ్కోలు పలుకుతున్నది రుక్మిణి.

''అప్పుడే ఇంటికి వెళ్ళక పోతే ఏం, ఒకసారి మా ఇంటికి వచ్చి వెళ్ళకూడదూ ?'' ఆ పక్క ఇంటి ఆమె ఆహ్వానం.

''కాదండీ! మా సుమతికి, నేను బయల్దేరే సరికి ఒహటే తలనొప్పి. మా ఆయన దగ్గర్నుంచి తలనొప్పి మాత్రలు తీసుకోమన్నాను. ఆయనకూ భిడియం, ఆ పిల్లకూ తగని సిగ్గు. ఎట్లా వుందో ఏమో—వస్తానూ...'' రుక్మిణి గొంతులో జాలి, బయట గాలివాలు మీద తేలి, గదిలోకి వెన్నెల కిరణంలో కలసి ప్రవహిస్తోంది.

కృష్ణారావు రెండంగల్లో కిటికీ దగ్గరకు చేరుకున్నాడు. సుమతి తన వాటాలోకి వెళ్ళి, తలుపు దగ్గరగా మూసుకుంది.

రుక్మిణి ప్రసాదంతోనూ, పూలసెజ్జతోనూ ముందుగా సుమతి వుంటున్న వాటాలోకి వెళ్ళింది.

సుమతి అప్పటికే పక్కమీద పడుక్కొంది, మంచం వాల్చుకొని. పట్టెమంచం, పట్టె మీద కూచుని, సుమతి తలను పట్టుకుని చూస్తూ, ''ఇంకా తగ్గలేదా అమ్మాయ్ ?'' అన్నది అనునయం .

''లేదండీ!''

''మీ మావయ్య దగ్గర్నుంచి మాత్రలుచ్చుకున్నావా ?''

''లేదండీ!''

''ఎందుకనీ ?'' రుక్మిణి చివాలున లేచి నిలబడింది. ''వంటరిగావున్న మగవాడితో మాట్లాడడానికే అంత భయపడిపోతే ఎట్లా? అయినా ఆయన ఏమన్నా పెద్దపులా, ఎలుగుబంటా? నేనెట్లాగో నీకు, ఆయనా అట్లాగే! ఉండు, నే తెస్తాను''

అంటూ వెళ్ళబోయి, అంతలో ఆగి ''నా మతీ మండినట్టే వుంది. ముందీ అమ్మవారి కుంకుమ నొసటన దిద్దుకో! ఈ అరటిపండు నోట్లో వేసుకో'' అంటూ కుంకుమా, అరటిపండూ ఆమె కిచ్చి, భర్త దగ్గరకు వచ్చింది.

''ఏమిటండీ గదంతా చీకటిగావుందే--లైటన్నా వేసుకోలేదేం ?'' అన్నది భర్తనుసమీపించి.

కిటికీలో నుండి వెన్నెట్లో తడిసిన ప్రకృతి వింతగా పరవశిస్తోంది కొబ్బరిఆకుల మధ్యగా చదరంగం గళ్ళను నేలమీద ఏర్పరుస్తున్నది. కిటికీ పక్కన వున్న పూవు వెంగవిచ్చుకుని మాధుర్య స్నానం చేస్తున్నది.

''వెన్నెట్లో నిల్చున్న వాడికి, చీకటి కనిపించదు రుక్కూ!''

''అబ్బో! కవిగారు కవిత్వంలోకి జారిపోతున్నారు.'' రుక్మిణి ప్రేమగా అతని జుత్తులోకి వేళ్ళు పోనిచ్చి సవరించింది. అతని మొహంమీద చిన్న కుంకుమబొట్టు దిద్దింది. అరటిపండు వొలిచి సగం అతని నోటి కందించింది. మిగిలిన సహాన్ని కళ్ళ కద్దుకుని తన నోట్లో వేసుకుంటూ, ''పాపం, సుమతి తలనొప్పితో ఒకటే బాధపడిపోతున్నదండీ — మీ దగ్గర మాత్రలున్నయ్ కదా, ఇవ్వకపోయినారా?'' అన్నది మందలింపుగా.

''నాకేం తెలుసూ, నన్నడగందే...'' కృష్ణారావు అమాయకంగా అన్నాడు.

''ఆ అమ్మాయికంటే అడగటానికి భిడియం; మీరే తీసుకువెళ్ళి ఇవ్వకపోయినారా ?''

''ఏమో, నువ్వే వొచ్చి ఇస్తావుకదా అని వూరుకున్నాను.''

''సరే ఇవ్వండి.''

రుక్మిణి మాత్రలు తీసుకుని అటుగా వెళ్ళబోతూ, ''ఇదేమిటండీ, మధ్య తలుపుతీసి గడియతీసి వుందేం ?'' అన్నది ఆశ్చర్యంగా. ''ఏమిటీ - అత్తరు వాసన గూడా గుబాళిస్తోందే- ఎక్కడినుంచబ్బా!''

కృష్ణారావు మొహాన చిరుచెమట పోసింది. అతనికంఠం వణికింది.

''అదీ...అదీ...!'' ఏదో సర్ది చెప్పబోయాడు. ఏం చెప్పాలో తోచలేదు.

'మతిమరుపు మనిషిని. నేనే గడియ తీసి వుంటాను. మళ్ళీ వేయడం మర్చి పోయుంటాను'' రుక్మిణే సమాధానంగా అన్నది.

కృష్ణారావు ఉస్సురని నిట్టూర్చాడు. ''నేనే రాసుకున్నాను''అన్నాడు మెల్లగా. రుక్మిణి, సుమతి దగ్గరకు వెళ్ళి తలనొప్పి మాత్రలిచ్చింది. వేడివేడి కాఫీ కాచి తాగించింది. ''చూడమ్మాయ్, ఇవ్వాళ నువ్వు భోజనం మాతోనే! వంటరిగా వున్న కొద్దీ పిచ్చిపిచ్చి ఆలోచనలు ఎక్కువౌతాయ్. ఆలోచనలతో తలనొప్పి ఎక్కువౌతుంది.''

''ఎందుకండీ...'' సుమతి బలహీనంగా అడ్డుచెప్పబోయింది.

''నువ్వేం చెప్పకు. నేను వినను!''

డైనింగు టేబిలు దగ్గర కృష్ణారావు, సుమతి ఒకరి మొహాలు మరొకరు నిర్భయంగా చూసుకోలేక పోతున్నారు. ఇద్దరూ ముక్కలు ముక్కలుగా రుక్మిణితోనే మాట్లాడుతున్నారు.

''గుత్తి వంకాయ కూరెట్లావుందండీ ?'' అన్నది రుక్మిణి, ''కోరి వండా'' అన్న భావాన్ని ధ్వనిస్తో.

''బావుంది'' కృష్ణారావు తలవంచుకునే సమాధానం చెప్పాడు.

''ఏవో, నాకోసం బావుందంటున్నారను

# మంచి ముత్యాల కబుర్లు


ముత్యం చిప్పలో పడే ప్రతి చినుకు ముత్యం కాలేదని – ఒక్క స్వాతి చినుకే ముత్యం కాగలదనీ అనేక రచనల్లో చదువుతుంటాము.

కాని ఇది యదార్థం కాదు. స్వాతిచినుకు అనేది అసలు లేదు. ఘనీభవించిన నీటి బిందువు రసాయనిక మార్పు చెంది ముత్యం అయి ఉండవచ్చునని పూర్వం అనుకొని ఉండవచ్చు.

ముత్యం చిప్పలు ఆలిచిప్పల్లా ఉంటాయి. వీటి లోపలి భాగంలో చిన్న ప్రాణి ఉంటుంది. ఈ ప్రాణికి ఎముకగాని ఏవిధమైన గట్టి పదార్థంగాని ఉండదు. పొరపాటున దానిలోకి ఇసుక రేణువుగాని మరేదైన సూక్ష్మమైన నలుసుగాని ప్రవేశించితే – ఆ ప్రాణి ఆ నలుసును బైటికి త్రోసివేయాలని సర్వ విధాల ప్రయత్నిస్తుంది. ఈ చర్యలో ఆ నలుసు అటు ఇటు దొర్లుతూ ఉంటుంది. ఆ ప్రాణిలోని రసాలు ఆ నలుసుమీద పొరలు పొరలుగా పేరుకుపోయి గట్టిపడుతుంది. ఇదే ముత్యం.

ఇవి తెలుపు, నీలం, నలుపు, బూడిద రంగు, గులాబి రంగుల్లో ఉంటాయి. ఎక్కువ సంఖ్య మామూలు తెల్లముత్యాలే ఉంటాయి. మంచి ముత్యాలను పరీక్షించి చూస్తే లోపల ఒక నలుసు తప్పక ఉంటుంది. కృత్రిమంగా తయారుచేసే నకిలీ ముత్యాలలో ఈ నలుసు ఉండదు !!

జపాన్‌లో మంచి ముత్యాలను తయారు చేసే పరిశ్రమ ఎంతో అభివృద్ధిలో ఉన్నది. ఈ చిప్పలను పల్లావు నీటిలో ఉంచి పెంచుతారు. లేదా పెద్ద పెద్ద నీటి మడుగులలో లేదా సిమెంటు తొట్టెలలో ఉంచి పెంచు



ముత్యాల ముగ్గు...

తారు. వాటికి ఆహారం, ప్రాణవాయువు అందేలా చూస్తారు. తగిన సమయంలో అతి సూక్ష్మమైన సూదితో ఒక చిన్న నలుసును ఆ చిప్పలోకి ప్రవేశపెడ్తారు. ఆ నలుసు దానిలోకి వెళ్ళగానే వెంటనే తిరుగుబాటు చేస్తూ ఆ నలుసును త్రోసివేయజూచి చివరికి తనలో పెద్ద ముత్యాన్ని తయారు చేస్తుంది. ఈ ముత్యాలను కల్చర్డ్ పరల్స్ అంటారు. ఇవి మంచి ముత్యాల మాదిరిగానే ఉంటాయి కాని ధర కొంచెం తక్కువ. ఆ మెరుపు – సప్త రంగుల కాంతి వీటికి కూడ ఉంటుంది.

రంగుగాని ముత్యపు సైజుగాని ఎవరు కూడ నిర్ణయించలేరు. గులాబిరంగు, నీలం రంగు మంచి ముత్యాలు చాల ఖరీదులో ఉంటాయి.

ఈ ముత్యపు చిప్పలను ఆంగ్లంలో ఆయిస్టర్ అంటారు. పాశ్చాత్య దేశస్తులు–ఫ్రాక్ దేశవాసులు వీటిని చాల ఇష్టంగా తింటారు. ఆయిస్టర్ సూప్ అని, పేస్ట్రీలు అని చేసి అమ్ముతారు.

ఈ చిప్పల లోపల తెల్లగా ఉండి సప్త రంగుల మెరుపు ఉంటుంది. దీన్ని మదర్ ఆఫ్ పెరల్ అంటారు. రెడ్‌ఫోర్ట్‌లో, ఆగ్రాఫోర్ట్‌లో, ఫతేపూర్‌సిక్రీలో ఈ మదర్ ఆఫ్ పరల్‌తో చేసిన కళాఖండాల్ని ప్రదర్శిస్తున్నారు. అద్భుతంగా ఉంటాయివి !

— కోమలాదేవి

కుంటాను. మన సుమతి ఇంకా బాగా వండుతుంది తెలుసా ?''

కృష్ణారావు సమాధానం చెప్పలేదు. సుమతి, రుక్మిణి వేపు బేలగా చూసింది.

''సుమతీ ! ఓ నాలుగురోజుల పాటు మా అన్నగారింటికి వెళ్ళి వస్తానమ్మా !'' అన్నది రుక్మిణి పులుసు వడ్డిస్తో.

''ఎందుకూ ?'' అన్నారు కృష్ణారావు, సుమతి ఒకేసారి.

''గుడికి వెళ్ళినప్పుడు అక్కడ మా వూరి వాళ్ళు కలిశారు. వాళ్ళు చెప్పారు, మా అన్నయ్యకు వంట్లో నలతగా వుందని ! నాకూ చూద్దాం అని పిస్తోంది'' రుక్మిణి గంభీరంగా అన్నది.

''ఇక్కడ మరి నేను...? '' కృష్ణారావు గొంతు అతనికే అసహజంగా వినిపించింది.

''మీకేమండీ...ఇక్కడ మనసుమతి వుందిగా, మీ అవుసరాలు కనుక్కుంటుంది. ఏం సుమతీ, కనుక్కోవూ ?''

సుమతి కీచుగా అన్నది. ''నేను కనుక్కోవడం ఏవిటీ ?''

రుక్మిణి పెద్దగా అన్నది. ''అట్లా కంగారు పడతావేమిటే పిచ్చిపిల్లా ! నీ అవసరాలు మేం కనుక్కుంటున్నప్పుడు, నేను వూళ్ళో లేనప్పుడు మీ మావయ్య అవసరాలేమిటో నువ్వు మాత్రం కనుక్కోవద్దా ?''

## ఏం ఆడవాళ్లు?

సుమతి సమాధానం చెప్పలేదు. కుర్చీలో నుండి లేచి, వాష్ బేసిన్‌లో చేయి కడుక్కుని, ''వస్తానత్తయ్యగారూ, నాకు తలకాయనొప్పి ఇంకా తగ్గలేదు'' అంటూ మెల్లమెల్లగా నడుస్తూ తన నాటాలోకి వెళ్లిపోయింది.

రుక్మిణి డైనింగ్ టేబిలు క్లీన్‌చేసి, వంటిళ్ళు తలుపువేసి, బెడ్‌రూంలోకి వచ్చేసరికి, కృష్ణారావు దీర్ఘంగా ఆలోచిస్తూ కనిపించాడు.

''ఏవిటండీ – ఆలోచిస్తున్నారు అంత దీర్ఘంగా ?'' అన్నది చిలిపిగా, మంచినీళ్ళ చెంబు మంచం పక్కన పెడుతూ.

''నువ్వు నిజంగానే వెళ్తున్నావా ?'' కృష్ణారావు గభాలున అడిగాడు.

''ఏం ? అందులో అంత వింత ఏం వుంది ? – ఇదివరకూ ఎన్నిసార్లు వెళ్ళలేదూ ?'' అన్నది రుక్మిణి.

''అహ ... ఇక్కడ ... !'' అర్ధోక్తిలో ఆగిపోయాడు కృష్ణారావు.

'మీకేం ఇబ్బంది వుండదు. ఎట్లా మసులుకోవాలో నేను సుమతితో చెప్పే వెళ్తానుగా !''

''సుమతెవరూ నా అవుసరాలు కనుక్కోడానికి, తీర్చడానికి ?''

''అట్లా అంటారేవండీ ! మీకూ, నాకూ కావలసిన పిల్ల కదా ?''

రుక్మిణి దీపం ఆర్పేసింది. ఆమె తల్లో సంపెంగలు అతన్ని ఆమె దగ్గరకు ఆహ్వానిస్తున్నాయి. ఒంటరి వెన్నెల, చల్లని పిల్లగాలి, మెత్తని శయ్య, ''రుక్కూ...'' అన్నాడు స్వప్న కంఠంతో కృష్ణారావు ఆమెను సందెట పొదువుకుంటూ. రుక్మిణి అతని కౌగిలిలో గువ్వపిట్టలా వొదిగిపోయింది. రుక్మిణిని అక్కున చేర్చుకుంటున్నప్పుడు ఒక్కక్షణం సుమతి అతని మనసులో మెదిలింది. ''ఈ రాత్రి రుక్మిణిది. మిగిలిన నాలుగు రాత్రులూ సుమతివి...'' అనుకున్నాడు లోలోపల.

మర్నాడు ప్రొద్దున్నే భర్తకు కాఫీ కాచి ఇచ్చి, అపూటకు వండిపెట్టి ''ఇహ నే వెళ్ళిరానా ?'' అన్నది రుక్మిణి, పర్మిషన్‌కోసం వెయిట్ చేస్తున్నట్లు.

''తప్పదా? ''

''ఎంతండీ, నాలుగు రోజులేగా ?''

పైకి ఎడబాటు విచారంతో, లోలోపల రానున్న రోజుల సరసాల ఊహల ఆనందంతో, కృష్ణారావు, ''సరే అయితే ! '' అన్నాడు గంభీరంతో రుక్మిణి సూట్‌కేసు తీసుకొని, బయటకు వచ్చి, ''అమ్మాయ్ సుమతీ! '' అంటూ కేక

# డాక్టర్ సలహాలు

ఎ. బి. ఆర్. — హైదరాబాద్

నా వయస్సు 25 సంవత్సరములు. నాకు బస్సులో ప్రయాణముచేస్తే తల నొప్పి, వాంతులు వుంటాయి. మాట్లాడుతున్నప్పుడు తల కదులు మందును. ఇది ఏదైనా జబ్బా? దీనికి నివారణోపాయం ఏమిటి?

★ చెవుల లోపలి భాగంలో సెమీ సర్క్యులర్ కెనాల్స్ అనేవి అమరివుంటాయి. వాటికీ, అవి అమరివున్న ఎముకకీ మధ్యన పెరీ లింఫ్ అనే ద్రవం వుంటుంది. సెమీ సర్క్యులర్ కెనాల్స్‌లో ఎండో లింఫ్ అనే ద్రవం వుంటుంది. బస్సు ప్రయాణం చేసేటప్పుడు ఏర్పడే కదలికలవల్ల ఈ ద్రవం ముందుకీ వెనుకకీ కదలటంవల్ల వాటిలోని నరాలు కంపించి మెదడుకి వర్తమానాన్ని తీసుకువెడతాయి. అక్కడ వున్న వామిటింగ్ సెంటర్‌కి కూడా వర్తమానం వెళ్ళినప్పుడు వాంతులు రావటం జరుగుతుంది.

ఇలా ప్రయాణాలలో 1 గం॥ ముందు ఎమిడాక్సిన్ మాత్ర వేసుకోవటం మంచిది. మాత్ర వేసుకొన్న 1 గం॥ వరకూ ఏ ఆహారమూ తీసుకోకూడదు.

వై. ఆర్. ఆర్. — ఒరిస్సా

నా వయస్సు 25 సం॥లు. నాకు ఎప్పుడూ చెమటలు విపరీతంగా పోస్తాయి. కొద్ది వేడి తగిలితే చాలు బట్టలు చెమటలతో తడిసి పోతున్నాయి. పడుకున్నా నిద్రలో స్నానం చేసినట్లు శరీరం తడిసి తల కూడా తడిగా వుంటుంది. కొంచెము శ్రమపడితేచాలు విపరీతముగా చెమట పడుతుంది.

★ దీనిని హైపర్ హైడ్రోసిస్ అని అంటారు ఈ రోగం పుట్టుకతోనే ఏర్పడినా దాని లక్షణాలు మాత్రం 20 సం॥ల తర్వాతనే బహిర్గతమవుతాయి. ఈ లక్షణం వున్నవారు చర్మ వైద్యుల దగ్గర పరీక్ష చేయించుకొని వారి సలహా ప్రకారం మందులు వాడవలసివుంటుంది.

ఎస్. వి. ఆర్. — సికింద్రాబాద్

నా వయస్సు 18 సం.లు. నాకు 6 నెలల నుండి తలపైన తెల్లటి పొట్టు లేస్తున్నది. విపరీతమైన దురద వున్నది. వెంట్రుకలు వూడిపోవుచున్నవి. ఈ పొట్టు లేచుటకు వెంట్రుకలు వూడిపోవుటకు ఏమైనా సంబంధము వున్నదా?

★ ఈ రోగం ఫంగస్ వల్ల ఏర్పడుతుంది వెంట్రుకల కుదుళ్ళకి ఫంగస్ రోగం విస్తరించటం వల్ల వెంట్రుకలు ఊడిపోవటం జరుగుతుంది.

దీనికి గ్రైసోవిన్ మాత్రలు రోజుకి ఆరు వంతున (పూటకి 2 వంతున మూడు పూటలు) 3 వారాలు తీసుకోవలసివుంటుంది. కొన్ని సందర్భాలలో 5 వారాలదాకా ఈ మాత్రలను వేసుకోవలసివుంటుంది.

ఎస్. వి. — బెటమచర్ల

నా వయస్సు 21 సం.లు. నాకు నాలుక క్రింది భాగమున పైన, ప్రక్కలకు, పెదవుల పైన, దవడలకు, వీటి అన్నిటిపైన గుల్లలు వున్నవి. ఇవి 5 సం.ల నుండి వస్తున్నవి. అన్నము సరిగ్గా తిననివ్వటములేదు.

★ సాధారణంగా ఈ గుల్లలు శరీరంలో విటమిన్ 'బి'కాంప్లెక్స్ అనే విటమినుల లోపాల వల్ల ఏర్పడతాయి.

ఈ విటమిన్ దంపుడుబియ్యం, సగ్గుబియ్యం, కామంచిఆకు మొదలయినవాటిలో ఎక్కువగా వుంటుంది. మనం ఎక్కువగా పాలిష్ చేయబడిన బియ్యపు అన్నం తినటంవల్ల, సహజంగా బియ్యం మీద వుండే బి. కాంప్లెక్స్ విటమిన్ పోతుంది. ఈరోగం తరచూ వచ్చేవారు దంపుడుబియ్యపు అన్నం, కామంచిఆకు రసం త్రాగటం మంచిది. తాత్కాలిక నివారణకు బి—కాంప్లెక్స్ మాత్రలు గాని ఇంజక్షన్లుగానీ తీసుకోవచ్చును.

కె. ఎ. — వెంకటగిరి

నా వయస్సు 18 సంవత్సరములు. మూడు సంవత్సరముల క్రితం నేను పుష్పవతినైనాను. కాని నాకు ఋతుక్రమము సక్రమంగా జరుగుటలేదు. మూడు నెలలు లేక అంతకంటె ఎక్కువకాలం తీసుకుంటోంది. ఈవిధంగా జరుగుటకు కారణ మేమిటి?

★ కొందరికి ఋతుక్రమం రావటం మొదలయిన నాలుగు లేక అయిదు సంవత్సరాల వరకూ ఇలా ఆలస్యం జరగటం సహజం.

కానీ నిరంతరంగా ఇలా ఆలస్యంగా రావటం మాత్రం సహజం కాదు కొందరికి నెత్తురులో హీమోగ్లోబిన్ తక్కువ అవటంవల్ల (అంటే అనీమియా వల్ల) ఇలా జరగటం జరుగుతుంది. అరుదుగా హార్మోనుల లోపాలవల్ల ఇలా జరుగ వచ్చును. ఏ రోగం అయినదీ లేడీ డాక్టర్ వద్ద పరీక్ష చేయించుకొని అవసరమయితే రోగాన్నిబట్టి చికిత్స చేయించుకోవటం అవసరం.

ఆర్. జి. — తిరుపతి

మా పిన్ని కూతురికి 9 సంవత్సరములు. 6 నెలల క్రితం లివర్ అన్నారు. దానికి మందులు వాడాము. ఒక నెల్లక్రితం 10 రోజులు జ్వరము వచ్చినది. కొద్దిరోజుల తర్వాత కుడిచెయ్యి, కుడికాలు పడిపోయినవి. చికిత్సానంతరము కాలు ఈడ్చినట్లు నడుస్తున్నదికాని చెయ్యి మాత్రం సరిగ్గా రాలేదు.

★ జ్వరం వచ్చిన తర్వాత కాలు చేయి పడిపోవటానికి మెనింజైటిస్ గాని, ఎనకెఫెలైటిస్ గాని కారణంఅయి వుంటుంది. అంటే మెదడు పైపొర గాని, మెదడు గాని వాచిందని అర్థం. ఇలా జరిగిన తర్వాత చేతులు కాళ్ళు మరలా స్వాధీనంలోకి రావటానికి చాలాకాలం పడుతుంది. అవి సరిగా రావాలంటే క్రమబద్ధంగా వ్యాయామం చేయించటం అవసరం. దీనిని వైద్య శాస్త్రంలో ఫిజియోతెరపీ అని అంటారు. నిర్లక్ష్యంచేస్తే ఎడంకాలికన్నా కుడికాలు చిన్నదిగా కనిపించటం జరుగుతుంది. తర్వాత నిరంతరంగా స్వాధీనంలోకి రాదు!

—డా॥ కె. వెంకటేశ్వరరావు

---

వేయబోయి, అటువేపుగా చూసి, "అదేమిటే?— నువ్వెక్కడికి బయల్దేరావూ?" అన్నది ఆశ్చర్యంగా.

"ఎన్నాళ్ళబట్టో మా స్నేహితురాలొకామె ఇంటికి వెళ్దామనుకుంటున్నాను. నిన్ననే మరీమరీ చెప్పింది.వెళ్దామనుకుంటే తలకాయ నొప్పితో..."

"ఇప్పుడెట్లా వుంది?"

"తలకాయనొప్పి అంత తొందరగా తగ్గి పోతుందిటండీ!" సుమతి, కృష్ణారావు వేపు కళ్ళ చివర్లతో చూస్తూ అన్నది.

"అయితే రెస్టుగా ఇంట్లో వుండక పోయినావా? ఇప్పుడీ ప్రయాణం ఎందుకూ?"

"వద్దండీ! మీరూ తేరుగదా, ఇక్కడ వున్న రద్దీ అది ఎక్కువే అవుతుంది తప్ప తగ్గదు. అంచేత మళ్ళీ వస్తాను, మీరు రాగానే!"

క్రిష్ణారావు బేలగా రుక్మిణి వేపు చూశాడు. కోపంగా సుమతి వేపు చూశాడు.

"నా సంగతి కనుక్కునే వాళ్ళెవరూ లేరు" అన్నాడు గాయపడ్డ వ్యక్తిత్వంతో.

"అయితే నన్ను వుండి పొమ్మంటారేవిటి?" అన్నది రుక్మిణి వెనక్కు తిరిగి.

"వద్దులే. వెళ్ళిరా!"

"నన్నుండమన్నా నేనుండను." రిక్షాలో ఎక్కుతూ అన్నది సుమతి.

ఇద్దరూ కనుమరుగైన తర్వాత, విసురుగా తలుపేసి "ఏం ఆడవాళ్ళు ... ?" అనుకున్నాడు కసిగా కృష్ణారావు. విసురుగా తలెత్తే సరికి వంటఇంట్లో స్టౌ పక్కగా ఫ్లాస్కు కనిపించింది. "పోనీలే, కాఫీ అయినా కలిపివుంచింది." అనుకుంటూ అక్కడకు నడిచాడు. ఫ్లాస్కు కింద ఓ చిన్న కాయితం అతణ్ణి వెక్కిరిస్తూ పలకరించింది.

"అయ్యా! శ్రీవారూ—సెంటు పూసుకున్నారు. మధ్య తలుపు గడియతీసి పెట్టారు. వెన్నెట్లో నిలబడ్డారు. ఎట్లా రమ్మంటారు మీ ప్రేయసిని? తెల్లచీర కట్టుకునా? మల్లెపూలు పెట్టుకునా?—దేవర వారి చిత్తం!! ఎట్లా రమ్మంటే అట్లా వస్తాం, ఆడవాళ్ళం, అంత కన్నా ఏం చేయగలం?"

కృష్ణారావు చేతిలో నుండి ఆ కాగితం గాలి లోకి ఎగిరి పోయింది.

"రుక్మిణీ!" అనుకున్నాడు మనసులో. "యూ హేవ్ ఫూల్డ్ మీ!" అనుకున్నాడు మళ్ళీ!

కానీ సుమతి అట్లా అర్థాంతరంగా ఎందుకు మనసు మార్చుకుందో అతనికి అర్థంకాలేదు.

దూరంగా ఆ వీధి చివరగా జరుగుతోన్న ఓ పెళ్ళి పందిట్లోంచి పెళ్ళి మంత్రాలు పెద్దగా వినిపిస్తున్నాయ్. "మాంగల్యం తంతునానేన..." ఆ తర్వాత పెళ్ళికుమారుడంటున్నాడు. "నాతి చరామి..."

ఆ మంత్రం విని కృష్ణారావు గట్టిగా పెదవి కొరుక్కున్నాడు. తన కోపం తన శత్రువై, నీరసంతో మూలమున్న కుర్చీలో చతికిల పడ్డాడు.